కర్నూలు | నంద్యాల వార్త
10 మే 2026 ఆదివారం పేజీలు 4

శక్తియాప్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి-ఎమ్మెల్యే

నందికొట్కూరు,మే 9, ప్రభాతవార్త:
మహిళలు శక్తియాప్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నియోజక వర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో పోలీసు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమెన్ సేఫ్టీ క్యాంపైన్ ప్రోగ్రామ్ ద్వారా మహిళలకు శ్రీ శక్తి యాప్ పై అవగా:హాన సదస్సుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి స్టేషన్‌లో శక్తి యాప్‌పై అవగాహన కలిగించాలని దీంతో వారు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోంటారని ఉద్దేశ్యంతో ముఖ్య మంత్రి ఈ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం, ఎస్సై మణికంఠ, సింగిల్ విండో చైర్మన్ హరిసర్వోత్తమరెడ్డి, వేల్పుల జ్యోతి, ఏపిఎం శ్రీనువాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిజిహెచ్ ..
మార్చురీ బంద్..!

మృతదేహాల కోసం బంధువులు ఎదురుచూపులు

కర్నూలు హాస్పిటల్ మే 9 ప్రభాతవార్త
కర్నూలు నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పోస్టుమార్టం మార్చురీ శనివారం మూత పడింది. శుక్రవారం మార్చురీలో పోస్టుమార్టం కోసం సిబ్బంది మృతుల కుటుంబాల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. నంద్యాల జిల్లా కోయిలకుంట్లకు చెందిన మృతుడి కుటుంబం నుంచి రూ.5 వేల డిమాండ్ చేసి, చివరకు రూ.2 వేల తీసుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో శనివారం అక్కడ పనిచేసే సిబ్బంది అధికారుల నుంచి ఎలాంటి సమస్యలు వస్తాయో వాటిని ఎదుర్కోవడం ఎలానో.. అనే భయంతో సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో మార్చురీ మూతపడింది. దీంతో అందులో ఉన్న మృతదేహాలకు సంబంధించిన బంధువులు ఆందోళన చెందారు. బాధితులు జిజిహెచ్ ప్రాంగణంలో ఉన్న ఫోరెన్సిక్ విభాగం వద్దకు చేరుకుని వారి వారి కుటుంబాలకు చెందిన మృతదేహాలను అప్పగించాలంటూ అందోళన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఈ సమస్యపై కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నర్సమ్మ బాధితులకు నచ్చజెప్పి పంపించి వేశారు. ఆ తదనంతరం మార్చురీ సిబ్బందిని పిలిపించి చర్చలు జరిపి తిరిగి మార్చురీ గది తెరిపించారు. దీంతో సమస్య సద్దుమణిగింది.

మెడికల్ విద్యపై..
విద్యార్థుల.. కోరిక.. కోరికగానే..!

ఎన్నో కలలు మరెన్నో ఆశయాలువేయి పగలు కష్టపడి చదివిడాక్టర్లుగా సమాజంలోగుర్తింపు పొందాలని కన్న తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని అనేక వేయ ప్రయాసలకు ఓర్చి వేలకు వేలు ఖర్చు చేసి కోచింగ్ సెంటర్లో నెలలు తరబడి సుదూర ప్రాంతాలలో చదివి నీట్ పరీక్షలో మంచిర్యాంకుతోఎంబీబీఎస్ సీటును సాధించాలని పట్టుదలతో ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్న వైద్య కళాశాలల కొరతతో డాక్టర్ కావాలని కోరికకోరికగానే మిగులుతుంది.

ఆదోని విద్య, మే9,ప్రభాతవార్త :
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొంతలో కొంతైనా..వైద్య విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అలాగే ఈ కళాశాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య సదుపాయం కల్పించాలని మన రాష్ట్రంలో 17 కాలేజీలను నిర్మించుకోవడానికి అనుమతులు వచ్చాయి దీంతో జగన్ ప్రభుత్వం చక.. చక.. భూసేకరణతో పాటు నిర్మాణాలు కూడా శరవేగంగా పూర్తి చేయడానికి పూనుకుంది.రాష్ట్రంలో మొత్తం 39 వైద్య కళాశాలలో ఉండగా దాదాపు 7215ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 18 ప్రభుత్వ వైద్య కళాశాలలు కాగా 20 ప్రైవేటు వైద్య కళాశాలలో ఒక డ్రీం యూనివర్సిటీ కలిపి మొత్తం 39 వైద్య కళాశాలలు ఉన్నాయి. ఈ క్రమంలోనే గత జగన్ ప్రభుత్వం 17 కాలేజీలకు అనుమతులు నిధులు కేంద్ర ప్రభుత్వాము ద్వారా పొంది రాష్ట్రంలో విజయనగరం రాజమండ్రి మచిలీపట్నం నంద్యాల ఏలూరు 5 కాలేజీలను పూర్తి చేసి అడ్మిషన్లను కూడా ప్రారంభం చేయించిందివీటిలో నీట్ యూజీ స్కోర్ ఆధారంగా అడ్మిషన్లు విద్యార్థులకు

లభిస్తాయి ఇందులో భాగంగా ఆల్ ఇండియా కోటా కింద 15 రాష్ట్ర కోటా కింద 85 సీట్లను భర్తీ చేయాల్సిప్రస్తుతం 7,215 ఎంబీబీఎస్ సీట్లకు గాను మన రాష్ట్రం నుండి దాదాపు 45 వేల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరై ఈనెల మూడున జరిగిన నీట్ పరీక్షనురాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు7215 సీట్లకు గాను 45000 మంది విద్యార్థులు పోటీ పడగా అందులో ఆల్ ఇండియా కోటాను 15 శాతం తీసివేయగా మిగిలిన సీట్లలో సర్దుకోవాల్సిన పరిస్థితి విద్యార్థులకు దాపరిచింది వేలకు వేలు కోచింగ్ పేరట ఫీజులు కట్టి విద్యాసంవత్సరాన్ని వృధా చేసుకుంటున్నా విద్య విద్యార్థుల వేద వర్ణనాతీతంకూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతమిగిలిన 12 మెడికల్ కాలేజీ ల పూర్తి చేసి ఉంటే మరో 3500 నుండి 3,800 వరకు సీట్లు పెరిగేదిఅని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారుపి పి పి విధానం ద్వారానిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించాలనే నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తీసుకుంది దీనిని వైసిపి పార్టీ తీవ్రంగా వ్యతిరేకించడంలో ప్రైవేట్ వ్యక్తులు ఎవరు ఈ కళాశాలను పూర్తి చేసి ప్రారంభించడానికి ముందుకు రాలేదు ఇలా ఉండగా కర్నూలు జిల్లా ఆదోని మెడికల్ కాలేజ్ కూడా ప్రైవేట్ పరం అవుతుందని అప్పట్లో వార్తలు రాగా తాము ఎలాంటి బిల్డింగ్ లో పాల్గొనలేదని అపోలో యాజమాన్యం స్పష్టం చేసింది దీంతో ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణం అర్ధాంతంగా నిలిచిపోయింది ఆదోని పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఆరెకల్ గ్రామ సమీపంలో దాదాపు 60 ఎకరాల భూమిని సేకరించి దాదాపు 71 కోట్ల వ్యయంతో వైద్య కళాశాల డాక్టర్ కోటర్స్ మరియు సిబ్బంది నివాసానికి తగిన ఇళ్లను నిర్మాణం చేపట్టింది మొత్తం దీని నిర్మాణానికి 475 కోట్లు అప్పటి ప్రభుత్వం ఖర్చుపుతుందని అంచనా వేసింది దాదాపు నిర్మాణంలో సగానికి పైగా పూర్తయింది ఈ ప్రాంత ప్రజల కలల సౌధం మెడికల్ కాలేజీ పూర్తి అవుతుందని కలలుగన్నారు అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆసక్తి చూపక పోవడంతో ఎక్కడ..

● వివరాలు 2లో

కరెంట్ షాక్ తగిలి రైతు మృతి

ప్యాపిలి మే9ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో శనివారం కరెంట్ షాక్ తగిలి బండి రామాంజనేయులు (47) అనే రైతు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. తోటలో మోటర్ ఆన్ చేయడానికి వెళ్లిన సమయంలో కరెంటు లేక పోవడంతో డిపి దగ్గరికి వెళ్లి చెక్ చేస్తుండగా కరెంటు షాక్ తగిలిందని పేర్కొన్నారు. కరెంట్ గురై అపస్మారక స్థితిలో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జలదుర్గం ఎస్సై తెలిపారు..

రోఖియా బి దీవెనలు అందరికి ఉండాలి

– మాజీ ఎమ్మెల్యే శిల్పా
వెలుగోడు,మే 9,ప్రభాతవార్త:
మండల కేంద్రమైన వెలుగోడులోని రోఖియా బి దీవెనలు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి తెలిపారు. శనివారం శిల్పా చక్రపాణిరెడ్డి రోఖియా బి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంధర్భంగా ఆయనకు వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వైసిపి నాయకుడు మీసాల నాగన్న కుమారుడి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వాదించారు. ఈ అలాగే వైసిపి మండల పార్టీ వైస్ ప్రశిడెంట్ మురుతుజావలి కుమారుడి వివాహ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి లాలం రమేష్,మాజీజ సర్పంచ్ వేల్పుల జైపాల్. దేశం తిరుపంరెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ మెంబరు ఇలియాస్‌ఖాన్, షంషీర్ ఆలీ, వంగాల నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గడువు ముగిసిన.. ఔట్సోర్సింగ్ ఏపీఆర్ఓ తొలగింపు

శ్రీశైలం ప్రాజెక్టు మే 9,ప్రభాతవార్త :
శ్రీశైల దేవస్థానంలో గత రెండు సంవత్సరాల పాటు ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహించిన అవుట్సోర్సింగ్ ఏ పీ ఆర్ ఓ గడువు ముగిసిపోవడంతో తొలగిస్తూ సంబంధిత ఏజెన్సీ కి శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు లేక ద్వారా తెలియపరచడం జరిగింది.దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్(ఎఫ్ ఏసి) వారు శ్రీశైల దేవస్థానం కు నూతనంగా ఏపీఆర్ఓ పోస్టును భర్తీ చేస్తూ శ్రీశైల దేవస్థానం ఈవోకు ఉత్తర్వులను జారీ చేశారు.ఈ నేపథ్యంలో కమిషనర్ ఉత్తర్వులను అమలుపరుస్తూ ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహిస్తూ గడువు ముగిసిన ఎపిఆర్ఓ సేవలు అవసరం లేదని ఏజెన్సీకి లేక ద్వారా తెలియపరచడం జరిగింది. అదేవిధంగా దేవదాయ శాఖ కమిషనర్ వారికి మరియు

దేవస్థానంలో ని ఆయా విభాగాల అధికారులకు,సిబ్బందికి లేఖలను పంపడం జరిగింది.గడువు ముగిసిన ఔట్సోర్సింగ్ ఏపిఆర్ఓ విధుల్లో చేరేముందు శ్రీశైల దేవస్థానంలో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఏపీఆర్ఓ పోస్టు ఖాళీగా ఉందని అభ్యర్థన చేయడంతో అప్పట్లోనే దేవస్థానం దరఖాస్తును తిరస్కరించినట్లు సమాచారం.తిరస్కరణ అనంతరం గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఎటువంటి పత్రికా ప్రకటనలు లేకుండా వైసిపి నాయకుల ప్రసన్నంతో,సిఫారసులతో దేవస్థానంలో విధుల్లో చేరడం జరిగిందని ఉద్యోగుల్లో చర్చనీ అంశంగా మారింది. క్షేత్రపాలన అధికారి తీసుకున్న నిర్ణయంపై దేవస్థానం ఉద్యోగులు హర్షించడం జరుగుతుంది.

మే 11న సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్..!

శ్రీశైలం ప్రాజెక్టు మే 9, ప్రభాతవార్త :
సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా మే 11వ తేదీన దేవస్థానంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్య నిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తెలిపారు. సోమనాథ ఆలయంపై దాడి జరిగి 1000 సంవత్సరాలు మరియు దాని పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారతప్రభుత్వ సాంస్కృతికశాఖ దేశవ్యాప్తంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరున పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంద ని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర దేవదాయశాఖ ఉత్తర్వుల మేరకు మే 11వ తేదీన శ్రీశైలదేవస్థానంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈసందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లుగా వారు తెలియజేశారు.

అంగరంగ వైభవంగా.. శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ రథోత్సవం..!

- **అశేష జనవాహిని మధ్య ముందుకు కదిలిన వెండి రథోత్సవం**
- **లక్ష్మమ్మవ్వకు జై నామస్మరణతో మార్మోగిన పట్టణం**
- **ఇన్‌చార్జి డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు**

ఆదోనిటౌన్, మే 09, ప్రభతవార్త:
ఆదోని పట్టణ ప్రజల ఇలవేల్పు... కొలిచే వారికి కొంగు బంగారంగా వరాలిచ్చే శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ 94వ వెండి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు రాయచోటి రామయ్య, రాయచోటి సుబ్బయ్య ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య రథోత్సవం జరిగింది. ముందుగా ఉదయం నుంచి అవ్వ వారికి జలాభిషేకం, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించి గోదంబి, బాదామిలతో పత్రేక్య అలంకరణ చేపట్టారు. ఆదోని పట్టణ ప్రజలే గాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఇసుకేస్తే రాలనంత జనంతో అవ్వ వారి ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది.

– భక్తులకు అన్నదానం ఏర్పాటు :
శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ 94వ వెండి రథోత్సవం సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థలు, భక్తులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీనాయుడు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని

వారు తెలిపారు. అవ్వ వారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

– ఆదోని ఇన్‌చార్జి డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు :
ఆదోని ఇన్‌చార్జి డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ జామ్ కాకుండా క్లియర్ చేశారు.

సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన..
ఢిల్లీ వాసులు..!

శ్రీశైలం ప్రాజెక్టు మే 9,ప్రభాతవార్త :
శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వచ్చిన ఢిల్లీ భక్తులకు సైబర్ మోసగాళ్లు టోకార వేశారు. శ్రీశైలంలో మల్లికార్జున సదనములు 9 ఏసీ గదులను ఓ వెబ్సైట్ ద్వారా భక్తులు బుక్ చేసుకున్నారు. గదుల బాడుగ నిమిత్తం భక్తులు రూ. 15 వేల రూపాయలు పేటియం ద్వారా చెల్లించడం జరిగింది.దేవస్థానం కు చెందిన మల్లికార్జున సదనంలో గదుల కొరకు సంప్రదించగా అక్కడి సిబ్బంది బుక్కు కాలేదని చెప్పడంతో ఢిల్లీ భక్తులు షాక్కు గురయ్యారు. దీంతో ఢిల్లీ భక్తులు సైబర్ మోసానికి గురి అయ్యామని వారు గుర్తించారు. ఢిల్లీ వాసులు హైదరాబాద్ నుంచి శనివారం నాడు 27 మంది టూరిస్ట్ బస్సులో శ్రీశైలం కు చేరుకున్నారు. నకిలీ వెబ్సైట్లతో సైబర్ మోసగాళ్లు యాత్రికులను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు.ఢిల్లీ వాసులు సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయారని తెలుసుకున్న శ్రీశైల దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు స్పందించారు. మోసపోయిన భక్తులకు వారికి ఉచిత వసతి, భోజనం, దర్శనం ఏర్పాట్లు చేశారు. సైబర్ మోసగాళ్ల చేతుల్లో మోస పోయిన ఢిల్లీ భక్తుల నుండి లిఖితపూర్వకంగా దేవస్థానం ప్రజా సంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు ఫిర్యాదును తీసుకున్నారు. సైబర్ మోసాలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయించా లని దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు. దేవస్థానం తరపున తమకు కావాల్సిన ఉచిత వసతి, భోజనము, దర్శనం ఏర్పాట్లు చేసినందుకు భక్తులు ఈవోకు కృతజ్ఞతలు తెలిపారు. నకిలీ వెబ్సైట్లను నమ్మి మోసపోవద్దని ఈవో తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా దోబూచులాడుతున్న.. వాతావరణం..!

– వాతావరణంలో మార్పు..ఆవెంటనే ఉక్క కూర్పు..
కోసిగి, మే 9, ప్రభాతవార్త :
జిల్లా వ్యాప్తంగా వాతావరణంలో మార్పు రావడంతో ప్రజలు ఆనందించే లోపే కారుమబ్బులు విడిపోయి భానుడు తన ప్రతాపాన్ని చూపించాడు.. ఎండలకు అల్లాడిపోతున్న ప్రజలతో వాతావరణం దోబూచులాడింది.. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని తెల్లవారుజామున జిల్లాలో అక్కడక్కడ చిరుజల్లులు కురిసాయి.. ఉదయం వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉండడంతో ప్రజలు కాస్తా సంతోషం వ్యక్తం చేసారు.. దీనికి తోడు చల్లనని గాలులు వీచడంతో ఉక్కపోతతో అల్లాడిన

ప్రజలకు వేసవి నుండి విడుదల కలిగినట్లు అనిపించింది.. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పలు చోట్ల కురవడంతో కొన్ని ప్రాంతాల్లో జలమయ మయ్యాయి. ఏప్రిల్ నెల నుంచి మే నెల 9వ తేది వరకు భానుడు తన ప్రచండ కోపాన్ని ప్రజలపై కుమ్మరించినట్లుగా వాతావరణం ఉంది.. ఉదయం కురిసిన కొద్దిపాటి వానతో పుడమి తల్లి తడిసి ఆహ్లాదకరంగా వాతావరణం మారటంతో చిన్నారులు, వృధ్ధులు ఊపిరి పీల్చుకున్నారు.. హమ్మయ్యా వేసవి తీవ్రతతో అలసిన ప్రజలకు ఊరటగా మారిన వాతావరణంలో చాలా సంతోషం వ్యక్తం చేసారు.. ఒక్కసారిగా ఉదయం 11 గంటల సమయానికే ఆవిరిగా మారిపోయింది.. మళ్లీ భానుడు తన ప్రతాపాన్ని చూపించటంతో ప్రజలు అల్లాడిపోయారు.. ఇదెక్కడి సమస్య బాబోయ్ అంటూ భయ పడ్డారు.. మంత్రాలయం నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో ఉదయం వేళ వర్షం కురిస్తే.. మధ్యాహ్నం నుండి భానుడి సెగలు ఠారెత్తించాయి.. మూగజీవాలు సైతం ఉపశమనం కోసం చెరువుల్లో సేదతీరాయి.. జాతీయ రహదారులన్నీ నిర్మానుష్యంగా మారిపోవటంతో వాహనాల రాకపోకలు తగ్గాయి.. వాతావరణం దోబుచులాటతో ప్రజలు ఉపశమనం నఉంచి మళ్లీ ఉక్కపోతతో అల్లాడిపోవటం కనిపించింది.. ఇక వర్షాలు ఎప్పుడు కురుస్తాయా..అని ప్రజలు ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు..

కిషోరీ వికాసంలో ఆరోగ్య మేళా నిర్వహణ

: రక్తహీనతపై కిషోర బాలికలకు అవగాహన

ఎమ్మిగనూరు టౌన్, మే 9, ప్రభాతవార్త: మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కిషోరీ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలో శనివారం ఆరోగ్య మేళా మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. కిషోర బాలికల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మే 1 నుండి జూన్ 9 వరకు జరుగుతున్న ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల బాలికలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గుడికల్ గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య మేళాకు కిషోర బాలికలు, బాలురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అనీమియా (రక్తహీనత), ఐరన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై వైద్య సిబ్బంది మరియు అధికారిణులు వివరించారు. ముఖ్యంగా కిషోర వయస్సులో సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల రక్తహీనత సమస్య అధికంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. రక్తహీనత కారణంగా అలసట, బలహీనత, తలనొప్పి, చదువులో ఏకాగ్రత లోపం వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. అలాగే ప్రతిరోజూ ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు, పండ్లు వంటి పోషకాహారం తీసుకోవడం ద్వారా ఐరన్ లోపాన్ని నివారించవచ్చని సూచించారు. బాలికలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మిగనూరు సీడీపీఓ సఫరున్నిసా బేగం మాట్లాడుతూ, కిషోర బాలికల శారీరక, మానసిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. వేసవి శిక్షణ తరగతుల ద్వారా ఆరోగ్యం, విద్య, వ్యక్తిత్వ వికాసం, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం బాలికలకు పోషకాహారంపై కరపత్రాలు పంపిణీ చేశారు.

మెడికల్ విద్యపై.. విద్యార్థుల.. కోరిక.. కోరికగానే..!

(మొదటి పేజీ తరువాయి) : వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది ఈ మెడికల్ కాలేజీ వల్ల బళ్ళారి కర్నూల్ వంటి పట్టణాలకు వైద్య సౌకర్యాన్ని పొందడానికిప్రజలు అనేక వేయప్రయాసాలు పడుతున్నారు ఏదైనా పెద్ద జబ్బు వస్తే 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నూల్ బళ్ళారి వంటి పట్టణాలకు వెళ్లడానికి ఈ ప్రాంత తీవ్ర ఇబ్బందులకుగురికావాల్సి వస్తుందిఇదే అదనగా పట్టణంలో పుట్టుగొడుగుల ప్రైవేట్ ఆస్పత్రులు రోగులను పీల్చి పిప్పి చేస్తున్నాయివేలకు వేలు ఫీజు తీసుకుంటూ చివరి దశలో చేతులు తీసి కర్నూలుకు వెళ్లి వైద్యం చేసుకోవాల్సిందిగా సలహా ఇవ్వడం పరిపాటిగా మారింది అలాగే ఏ చిన్న ప్రమాదం జరిగిన ఇక్కడి నుండి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతున్నారూ. కర్నూలుకు వెళ్లే పనిలోనే అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు ఇంతటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇక్కడి ప్రజాప్రతినిధులు గాని అధికార పార్టీ నాయకులు గాని మెడికల్ కాలేజ్ నిర్మాణం పట్ల ఎలాంటి శ్రద్ధను చూపడం లేదని విమర్శలు మెండుగా ఉన్నాయిఅయితే మెడికల్ కాలేజీ చుట్టుపక్కల వెంచర్లు ప్లాట్లు వేసి నాయకులు పెద్ద ఎత్తున అమ్ముకుని సొమ్ము చేసుకోవడం శోచనీయంప్రజాసంఘాలు వామపక్షాలు వైసిపి పెద్ద ఎత్తున మెడికల్ కాలేజీ కోసం ఉద్యమం చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని పలువురు నాయకులు వాపోతున్నారు.

మహిళలకు అవగాహన కార్యక్రమం

: డయల్ 100, దిశ యాప్, పోక్సో చట్టంపై అవగాహన కల్పించిన ఎస్సై భూపాలుడు..



బనగానపల్లె, మే 9, ప్రభాతవార్త: మండలంలోని పలుకూరు గ్రామంలో నందివర్గం పోలీసు స్టేషన్ ఎస్సై భూపాలుడు ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భూపాలుడు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, డయల్ 112, దిశ యాప్‌లు మహిళలకు మరియు ప్రజలకు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి వల్ల మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య మరియు సామాజిక సమస్యలను గ్రామ ప్రజలకు వివరించారు. సెల్‌ఫోన్లలో వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు పంపడం, సోషల్ మీడియా యాప్‌లలో షేర్ చేయడం వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు చెప్పడం ద్వారా ఎదురయ్యే మోసాలపై హెచ్చరించారు. అలాగే పోక్సో చట్టం గురించి మహిళలకు వివరించి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇతరులకు ఓటీపీలు చెప్పడం వల్ల బ్యాంకు ఖాతాలకు ముప్పు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్

- టీడీపీ యువ నాయకులు ఈబీజీ రాజేంద్రగౌడ్

హొళగుంద, మే 09, ప్రభాతవార్త: క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని టీడీపీ యువ నాయకులు ఈబీజీ రాజేంద్రగౌడ్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన హొళగుందలో నిర్వహిస్తున్న ఈ.అనసూయమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటూ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవిండ్‌గౌడ్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నాయి. శనివారం జరిగిన మ్యాచ్‌లో మాక్స్ 11 మరియు వందవాగిలి జట్లు తలపడ్డాయి. ఇరు జట్ల ఆటగాళ్లు చివరి వరకు పోరాడడంతో మ్యాచ్ హోరాహోరీగా సాగి ప్రేక్షకులను అలరించింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు టాస్‌ను టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్ ఎగరవేశారు. అనంతరం క్రీడాకారులను నాయకులు అభినందించి వారికి ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ యువ నాయకుడు ఈబీజీ రాజేంద్రగౌడ్, టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్, టీడీపీ యువ నాయకుడు ఈబీజీ భువనేష్‌గౌడ్, టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్, టీడీపీ మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌రహమాన్, తిమ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకుడు రాజేంద్రగౌడ్, నాయకులు మాట్లాడుతూ ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్‌లు గ్రామీణ ప్రాంతాల్లోని యువవత ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. క్రీడల్లో యువత క్రమశిక్షణతో పాటు ఐక్యతాభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణ పట్ల స్థానిక యువత, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

వాసాపురంలో అంగరంగ వైభవంగా చతుర్థ వార్షికోత్సవ వేడుకలు

- వార్షికోత్సవ వేడుకల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల సేవలు

రుద్రవరం, మే 9, ప్రభాతవార్తః రుద్రవరం మండల కేంద్రం అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలసిన శ్రీవాసాపుర వెంకటేశ్వరస్వామి, శ్రీమానస సరోవర లింగేశ్వరస్వాముల చతుర్థవార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగవైభవంగా జరిగాయి. ఈవార్షికోత్సవ వేడుకల్లో రుద్రవరం ఆదర్శపాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సేవలు చేశారు. ఈకార్యక్రమం ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు క్రమశిక్షణతో భక్తిభావంతో తమసేవలను అందించారు. అనంతరం స్వామివార్లకు ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ ఆధ్వర్యంలో శ్రీవాసాపుర వెంకటేశ్వర, లక్ష్మీగోదాదేవి సమేతలకు అంగరంగవైభవంగా భక్తుల గోవిందనామ స్మరణ మధ్యలో కళ్యాణం నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు విచ్చేసిన భక్తాదులందరికి ఆలయ నిర్వాహకులు మధుసూధన్‌రెడ్డి, రంగనాయకులు శెట్టి, ఈడిగే నరసింహులు, అల్పాహారం భోజన వసతులు స్వామివారి తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈవార్షికోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జయప్ప పోలీస్ బందోబస్తు పకడ్బందిగా ఏర్పాటు చేశారు.

కూటమి ప్రభుత్వం.. హామీలు అమలు చేయాలి..

ఎమ్మిగనూరు టౌన్, మే 9, ప్రభాతవార్త: ఎన్నికల సందర్భంగా పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలోని 34వ వార్డు పరిధిలోని వేణు విద్యాలయం స్కూల్ లైన్, లక్ష్మీపేట ప్రాంతంలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజలు, సీపీఐ నాయకులు కలిసి శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. గుంతలతో నిండిన రహదారుల కారణంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీపీఐ నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం, కాలనీల అభివృద్ధిపై ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రహదారుల పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.లక్ష్మీపేట ప్రాంతంలో వెంటనే నూతన సీసీ రోడ్డు నిర్మించాలని, ప్రజల సమస్యలను మున్సిపల్ అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ఉక్కు పాదము

నంద్యాల క్రైమ్, మే 9, ప్రభాతవార్త : కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీన్ మార్గదర్శకత్వంలజిల్లా యస్పి సునీల్ షేరాన్ అదేశాల మేరకు శనివరాము నంద్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ అధ్వర్యంలో విజిబుల్ పోలిసింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య కూడళ్లు రద్దీ ప్రాంతాలు రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహణ కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ద్విచ్చరక వాహనదారులు తప్పనిసరిగా హెల్మట్ ధరించాలని కారులో సిట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. అదిక వేగము డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్‌పోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడము త్రిబుల్ రైడింగు వంటి ఉల్లంఘనలుప్రమాదాలకు కారణబము అవుతాయని హెచ్చరించాఉ. ట్రిఇపఖ నిబందనలు ఉల్లంఘించడము పలువురిపై జరిమానాలు విదించారు.

బ్రహ్మోత్సవాల్లో మొదటి బహుమతి తెలంగాణ ఎడ్లకి

కోవెలకుంట్ల, మే 9, ప్రభాతవార్త : కోవెలకుంట్ల పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భముగా నిర్వహించిన ఎడ్ల పోటీల్ల మొదటి బహుమతి తెలంగాఱనకు చెందిని ఎయస్పి సురేందిరెడ్డి ఎడ్లు సాదించగా వాటికి రాష్ట్ర రోడ్డు భవనాలు,పెట్టుబడులు మౌళిక వసతుల శాఖ మంత్రి అందించిన లక్ష 50000 అందించామని వైస్ చైర్మన్ కక్రిమద్దెల నాగేంద్రబాబు చెప్పారు. అలాగే రెండవ బహుమతి ప్రొదుటూరు నియోజక వర్గంలోని చైటిపల్లెకు చెందిన ఎడ్లు గెలుముకోగా వాటిని ప్రముఖ రియల్‌ఏస్టేట్ వ్యాపారి కాకి.రమేస్ అందించిన రూ 90000 బహుమతి అందించామని చెప్పారు. మిగతా బహుమతులు కూడ అందించామని చెప్పారు.

ఆదోని కబడ్డీ సమరంలో బెంగళూరు జైత్రయాత్ర

: దక్షిణ భారత స్థాయి టోర్నమెంట్‌లో ఛాంపియన్‌గా నిలిచిన బెంగళూరు జట్టు..

: విజేతలకు బహుమతులు అందజేసిన టీడీపీ యువనేత సిద్ధార్థ నాయుడు, పలువురు అతిథులు..

ఆదోని, మే 9, ప్రభాతవార్త : ఆదోని పట్టణ ఆరాధ్య దైవం శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ 94వ వెండి రథోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సౌత్ ఇండియా లెవల్ కబడ్డీ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ఆదోని యువశక్తి టీం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ఈ పోటీలు క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఉత్కంఠభరిత పోరు: ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, గోవా మరియు తమిళనాడు వంటి దక్షిణ భారత రాష్ట్రాల నుండి మొత్తం 30 జట్లు పాల్గొన్నాయి. శనివారం రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బెంగళూరు జట్టు, గోవా జట్టుపై అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతగా (ఛాంపియన్) నిలిచింది.ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ యువనేత సిద్ధార్థ నాయుడు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతలో క్రమశిక్షణను, పట్టుదలను పెంపొందిస్తాయని, జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడంలో ఆదోని యువశక్తి టీం కృషి అభినందనీయమని కొనియాడారు.

నగదు బహుమతుల వివరాలు:

ప్రథమ బహుమతి: బెంగళూరు జట్టుకు రూ. 50,000 నగదు మరియు ట్రోఫీ. **ద్వితీయ బహుమతి:** గోవా జట్టుకు రూ. 30,000 నగదు. **తృతీయ బహుమతి:** రూ. 20,000 నగదు. **నాల్గవ బహుమతి:** రూ. 10,000 నగదు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందే శారద, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెక్కల రామకృష్ణ, టిడిపి యువ నాయకులు మున్సిపల్ కమిషనర్ నయూమ్ అహ్మద్ స్థానిక ప్రజాప్రతినిధులు, ఆదోని యువశక్తి టీం ప్రతినిధులు మరియు వేలాది మంది క్రీడాభిమానులు పాల్గొన్నారు.

వేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు డిమాండ్..

ఆలూరు, మే 9, ప్రభాతవార్త : మే 14న ఆలూరు లో రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఐ పిలుపు.. సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ పాల్గొంటారు..సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డ య్య ఆలూరు వేదవతి ప్రాజెక్టుకు తక్షణమే నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతూ మే 14న ఆలూరు పట్టణంలోని ఉమా కళ్యాణ మండపంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి వేదవతి ప్రాజెక్టు పూర్తి కావడం అత్యవసరమన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు, త్రాగునీరు నియోజవర్గంలో అన్ని గ్రామాలకు అందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల ఆలూరు ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు, ప్రజా సంఘాలు, అన్ని పార్టీల నాయకులు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ హాజరవుతారని, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పి. రామాంజనేయులు, రైతు సంఘం తాలూకా కార్యదర్శి సి. గోపాలు, ఏఐటీయూసీ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి రూ.25,116 విరాళం..



బనగానపల్లె, మే 9, ప్రభాతవార్త: మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి ఆలయ అభివృద్ధి నిమిత్తం ఒంగోలు వాస్తవ్యులు శేఖర్ వారి ధర్మపత్నీ పుష్పలత వారి కుమార్తెలు డా. హేమ చైతన్య, డా. మినుమనూరి విజయలక్ష్మి కలిసి రూ.25,116 నగదు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేద పండితులకు అందించారు. అనంతరం దాతలను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

వెంకటేశ్వర స్వామి కళ్యాణం..

చాగలమర్రి రూరల్, మే 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని మూడు రాళ్లపల్లె గ్రామంలో వెలిసిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అనిల్ కుమార్ పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి, లక్ష్మీ లతో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. శ్రావణ నక్షత్రం కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామి పల్లకి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు రిటైర్డ్ ఇంజనీర్ చిన్న ఓబుల్ రెడ్డి, పద్మావతి, ఓబుల్ రెడ్డి, విజయమ్మ విజయమ్మ దంపతులతో పాటు రామేశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అరుణ, సుబ్బరాయుడు, వెంకట తులసమ్మ దంపతులు, శ్రీనివాసులు రజిత, నాగేంద్ర ప్రసాద్ నాగజ్యోతి, కార్తీక్ నాగ మంజుల రాణి తదితరులు పాల్గొన్నారు.

జాంబవంతుని ఆలయ జీర్ణోదరణ కార్యక్రమం..

చాగలమర్రి, మే 9, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాలుమర్రిలోని పాత బస్టాండులో వెలసిన అత్యంత పురాతనమైన జాంబవంతుని ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజారులు శ్రీనివాస శర్మ గణపతి పూజ, కలశ ఆరాధన, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. గణపతి ప్రతిష్ట, శ్రీకృష్ణుని ప్రతిష్ట, సూర్య దేవుని ప్రతిష్ట, ప్రధాన ఆలయ శిఖర ప్రతిష్ట హోమాలు జరిపించారు. కార్యక్రమంలో పూజారులు లక్ష్మీకాంత శర్మ, పవన్ కుమార్, సోమనాథ్ శర్మ, చరణ్ కుమార్ విశేష పూజలు జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

03 page 10-05_03 page 10-05.qxd 09-05-2026 PM 11:37 Page 1

యాగంటి బసవన్న గోశాలలో ఉచిత వివాహ సేవలు ప్రారంభం

: గోవుల సంరక్షణతో పాటు సామాజిక సేవలో ముందున్న బుర్ర వెంకటేశ్వర్లు

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ఎర్రమల కొండల్లో వెలసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఉన్న బసవన్న గోశాలలో శనివారం గోశాల అధినేత బుర్ర వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని తన స్వగ్రామమైన పండ్లాపురంలో గత కొన్ని సంవత్సరాలుగా వందకు పైగా గోవులను పెంచుతున్నట్లు తెలిపారు. అలాగే 2020 సంవత్సరం నుంచి బసవన్న గోశాలను నిర్మించి, గోవుల సంరక్షణకు అన్ని విధాల సదుపాయాలు కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం స్వామివారి అనుగ్రహంతో పాటు నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం ఆశీస్సులతో ఈ సేవలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

బనగానపల్లె, మే 9 ప్రభాతవార్త:
గోశాలలోని గోవుల పాలతో భక్తులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించేందుకు పాలను తీసుకెళ్తున్నారని తెలిపారు. తల్లిపాలు లేని చిన్నారులకు గోవు పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని భావించి అనేక మంది ప్రజలు ఇక్కడికి వచ్చి పాలు తీసుకుపోతున్నారని చెప్పారు. ఎప్పుడైనా గోవు పాలు అవసరమైతే బసవన్న గోశాలకు వచ్చి పొందవచ్చని ఆయన కోరారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గ నగర ఉప్పర సంఘం అధ్యక్షుడిగా ఉన్న బుర్ర వెంకటేశ్వర్లు, కులమత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు బసవన్న గోశాలలో వివాహాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. వివాహ తేదీ కోసం 10 నుంచి 15 రోజుల ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఒకసారి తేదీ ఖరారైన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పులు ఉండవని స్పష్టం చేశారు. వివాహాలకు అవసరమైన వంట సామగ్రి, డెకరేషన్, కుర్చీలు తదితర సామగ్రి సుమారు 1500 మందికి సరిపడే విధంగా ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించారు. ఈ సేవలకు శ్రీకారం చుడుతూ శనివారం సగర కుటుంబానికి చెందిన రెడ్డప్ప వివాహాన్ని బసవన్న గోశాలలో నిర్వహించారు. పెళ్లి కుమారుడికి తల్లిదండ్రులు లేకపోవడంతో తన సొంత ఖర్చులతో వివాహ భోజనాలు ఏర్పాటు చేసి, సుమారు 400 మందికి ఉచితంగా అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. గోవుల సంరక్షణతో పాటు ఉచిత వివాహ సేవలు అందించడం అభినందనీయమని, బనగానపల్లె నియోజకవర్గంతో పాటు నంద్యాల జిల్లా, ఇతర ప్రాంతాల ప్రజలు కూడా బుర్ర వెంకటేశ్వర్ల సేవలను ప్రశంసిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు.

చంద్రమౌళీశ్వరరెడ్డి సేవలు మరువలేనివి

– చంద్రమౌళీశ్వరరెడ్డి మృతి పట్ల సంతాపం



గడివేముల, మే 09, ప్రభాతవార్త: సుధీర్ఘ కాలంపాటు రేషన్ డీలర్ల మండల అధ్యక్షులుగా పనిచేసిన కె.బొల్లవరం గ్రామానికి చెందిన చంద్రమౌళీశ్వరరెడ్డి ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పలువురు శనివారం చంద్రమౌళీశ్వరరెడ్డి మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతి పట్ల సంతాపం తెలియజేశారు. రేషన్ డీలర్ల మండలాధ్యక్షులుగా చంద్రమౌళీశ్వరరెడ్డి పనిచేసిన సమయంలో పలు సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన సేవలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మృతి తీరనిలోటని వారు వాపోయారు. బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించి చంద్రమౌళీశ్వరరెడ్డి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

శ్రీఅభయాంజనేయస్వామి గుడి ప్రతిష్ఠ కార్యక్రమంలో టిడిపి నాయకులు

పగిడ్యాల, మే 9, ప్రభాతవార్త : పగిడ్యాల మండలం నె హ్రూనగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీఆభయాంజనేయస్వామి ఆలయ, గుడిప్రతిష్ఠ కార్యక్రమంలో శనివారం టిడిపి నాయకులు బండి జయరాజు, బాలవీరయ్య, కాశిరాజు హేమసుందరాజు, గంజాయి గోపాల్ సందర్శించి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాలమర్రి నాగరాజు, ఇమ్మడి రవిచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

మంచితనానికి మారుపేరు రెడ్డిగారి గోవిందరెడ్డి



పగిడ్యాల, మే 9, ప్రభాతవార్త : మంచితనానికి మారు పేరు రెడ్డిగారి గోవిందరెడ్డి అనీ పలవురు వక్తలు అన్నారు. స్థానిక కోట ఉమామహేశ్వర శివాలయం ఆవరణంలో శనివారం రాత్రి 7 గంటలకు రెడ్డిగారి గోవిందరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. రెండు నిమషాలు మౌనంపాటించారు. ఈ సందర్భంగా ఆద్యాత్మికవేత్త బొగ్గుల శివారెడ్డి మాట్లాడుతూ రాజకీయకుటుంబము గోవిందరెడ్డిది అన్నారు. గోవిందరెడ్డి తండ్రి రెడ్డిగారి రామచంద్రారెడ్డి పగిడ్యాల గ్రామానికి చాలా కాలం రెడ్డి పనిచేశారన్నారు. ఎంతో మంది సహాయసహకారాలు అందించిన నేపథ్యం కుటుంభమన్నారు. మంచితనానికి మారుపేరు స్నేహశీలి ఆద్యాత్మిక చింతనకలిగిన వ్యకి అన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా తమ హృదయాలలో నిలిచేవుంటాడన్నారు. కొందరు ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. డాక్టర్ పార్థసారధిరెడ్డి, శశిభూషణ్, సల్లా జయశంకరెడ్డి, సల్లా మహేశ్వరెడ్డి బొబ్బిటి నాగేశ్వరరెడ్డి, రాయపు వెంకటరమణారెడ్డి,రమణయ్యశెట్టి కుటుంబసభ్యులు, కోటవీధిలోని మహిళలు పాల్గొన్నారు. గోవిందరెడ్డి స్వగృహంలో ఘననివాళి : మండల కేంద్రమైన పగిడ్యాలలోని రెడ్డిగారి గోవిందరెడ్డి స్వగృహంలో కి.శే. గోవిందరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాయపు రామచంద్రారెడ్డి, డాక్టర్ పార్థసారదిరెడ్డి, లెచ్చరర్ గోవిందరెడ్డి, నాగార్జునరెడ్డి, వెంకటరమణారెడ్డి, ప్రసాదరెడ్డి, సీతారామిరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, బొగ్గుల శివారెడ్డి, గ్రామపెద్దలు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ డైరెక్టర్ తల్లి మృతి పట్ల సంతాపం



మంత్రాలయం, మే 9, ప్రభాతవార్త;
మండలంలోని మాలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న గారి తల్లి నాంచారమ్మ(75) పృద్ధాప్య కారణాలతో మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి శనివారం మాలపల్లి గ్రామానికి చేరుకుని నాంచారమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. లక్ష్మన్న, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భవన నిర్మాణాలకు ఇబ్బందులు రాకూడదనే ఇసుక రీచ్ ఏర్పాటు

కోడుమూరు, మే 9, ప్రభాతవార్త ఃభవన నిర్మాణాలకు ఇబ్బందులు రాకూడదనే కోడుమూరు హంద్రీ నదిలో ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసినట్లు స్థానిక టీడీపీ నాయకులు అనుగొండ రామకృష్ణ, గోపాల్ నాయుడు, గంగాధర్ నాయుడులు చెప్పారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. భవన నిర్మాణాలకు ఇసుక భారం కాకూడదనే లక్ష్యంతో అందరికీ అందుబాటులో ఉండేందుకు ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌పై ఇక్కడున్న వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వీటీని తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సామాన్య ప్రజలకు ఇసుక భారంగా కాకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక తరలింపుకు అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లు దూరం కావడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిగణలోకి తీసుకొని ఇక్కడ ఒక రైతుకు చెందిన పట్టా భూమిలో ఇసుకను తీసుకునేందుకు ఏర్పాటు చేస్తే దీనిని రాజకీయం చేయాలని కోవడం తగదన్నారు. ఈ సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు,ట్రాక్టర్ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ

: పత్తినగరంమెట్ట వద్ద నాల్గవ శనివారం సేవా కార్యక్రమం

బనగానపల్లె, మే 9, ప్రభాతవార్త: మండలంలోని పత్తినగరం గ్రామం మెట్ట వద్ద శనివారం శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానం, యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయాలకు వెళ్లే భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. పరిమి కృష్ణవేణి, ఉపాధ్యాయుడు పర్లపాటి రాఘవేంద్ర సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది భక్తులు మజ్జిగ సేవించారు. ప్రస్తుతం తీవ్ర ఎండలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం భక్తులకు ఎంతో ఉపశమనం కలిగించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చంద్రమోళి, వంశీకృష్ణ, గిరి, వినోద్, బీజేపీ అర్బన్ మండల అధ్యక్షుడు యాదగిరి, శివకృష్ణ యాదవ్ కుమార్తె దివ్యవర్ష, భార్య లక్ష్మి అనురాధ, కోడలు భారతి తదితరులు పాల్గొన్నారు.

కోళ్ళబావాపురం గ్రామంలో.. నాటుసారా ధ్వంసం..

నందికొట్కూరు, మే 9, ప్రభాతవార్త: డిప్యూటి కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీదేవి, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సైలు ఎస్.ఎం.డి.జఫరుల్లా, బి.శ్రీనువాసులు మండల పరిధిలోని కోళ్ళబావాపురంలో దాడులు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ దాడులలో కోళ్ళబావాపురం సుకుంలమ్మ దేవర సంధర్భంగా అటవి ప్రాంతంలో భారీగా సారా తయారు చేస్తున్నట్లుగా సమాచారం రావడంతో దాడులు చేసి 250 లీటర్ల బెల్లం ఊట, 15 లీటర్లు నాటుసారా ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ పి.వధ్మనాభం, డి.మధుసూదన్ ప్రసాద్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మాధవస్వామి, పెద్దమ్మ అవ్వ విగ్రహా ప్రతిష్టాపన

ఆస్పరి, మే 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని శంకరబండ గ్రామంలో శ్రీ మాధవస్వామి,పెద్దమ్మ అవ్వ ధ్వజస్థంభం, విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం పురోహితులు అనిల్ శర్మ,రూపం మోహన్ శర్మ ఉదయం 8.30 సరియగు మిధున లగ్న శుభపురస్కారం నందు యంత్ర ప్రతిష్ట, శ్రీపెద్దమ్మ అవ్వప్రతిష్ట 10.30 గంటలకు ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిష్టాంగ హోమము, బలిహారణ, పూర్ణాహుతి,మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు చేసి తీరర్థ ప్రసాదాలు అందజేశారు.గ్రామంలో ఉదయం నుండే ఆడపడుచులు ఒడిబియ్యం పోసుకొని ఆలయం వెళ్లి స్వామివారికి ఒడి బియ్యం సమర్పించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, హారసర్వోత్తమరెడ్డి, లాయర్ మాధవ కృష్ణ, ముత్యాలరెడ్డి, చంద్రశేఖర్, నాగేందర్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి పి.కోటకొండలో భక్తయోగ ఆంజనేయస్వామి ఉత్సవాలు



దేవనకొండ, మే 09, ప్రభాతవార్త;
మండల పరిధిలోని పి.కోటకొండ గ్రామంలో భక్తయోగ ఆంజనేయస్వామి ఉత్సవాలు ఆదివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు యోగేశ్వరరావు శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ చేశామన్నారు. ఆదివారం ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలతో ప్రారంభమై అంకురార్పణ, కలశ సా ్థపన, మంగళహారతి, సోమవారం నవగ్రహ జపములు, తీర్థ ప్రసాదములు, మంగళవారం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తాదులు ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ, క్రికెట్, స్పీడ్ సైకిల్ వంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

బీసీ భవన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎంపీకి వినతి

– ఎంపీని కలిసి విన్నవించిన బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు

ఆదోనిలీగల్, మే 09, ప్రభాతవార్త; ఆదోని రెవెన్యూ డివిజన్‌లో శ్రీ మహాత్మా జ్యోతిబాపూలే భవనము (బీసీ భవన్) ఏర్పాటు చేయాలని ఆదోనికి వచ్చిన ఎంపీ బస్తిపాటి నాగరాజును బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు కలిసి విన్నవించారు. ఈ మేరకు శనివారం ఎంపీకి ఆయన వినతి పత్రం అందించి మాట్లాడారు. మన రాష్ట్రంలో దాదాపుగా 150 బీసీ కులాలు ఉన్నాయని, ఆదోని డివిజన్‌లో కూడా మేజర్‌గా దాదాపు 25 కులాలు ఉన్నాయన్నారు. వీరికి కనీసం ఒక మీటింగ్ హాల్ గానీ, ఒక లైబ్రరీ రూమ్ గానీ, స్ఫూర్తి కేంద్ర కానీ లేవన్నారు. శ్రీ మహాత్మా జ్యోతిరావుపూలే భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో కూడా నాలుగైదు సార్లు వినతి పత్రాలు అందించామన్నారు. ఇంతవరకు ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి బీసీ భవనం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలన్నారు. స్పందించి ఎంపీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కురువ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, డైరెక్టర్ రామకృష్ణ, బిల్డింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరేకల్ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కత్తి హనుమంతరావు, మహర్షి స్కూల్ అధినేత విజయ్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

04 page 10_04 page 10.qxd 09-05-2026 PM 10:26 Page 1

సిఎం చంద్రబాబు హాయాంలోనే అభివృద్ధి సాధ్యం - ఎంపి బైరెడ్డి శబరి

పగిడ్యాల, మే 9,ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాయాంలోనే అభివృద్ధి సాధ్యమనీ నంద్యాల ఎంపి లోక్‌సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో ప్రజల సౌకర్యార్థం రూ. 25లక్షలతో నిర్మించిన సిసిరోడ్లను ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం అన్నారు. తెలుగుదేశం పార్టీ హాయాంలో రెండు దఫాలు ఎంఎల్ఏగా చేసిన సమయంలో మానాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి గ్రామాల్లో చేపట్టిన సిసిరోడ్లు, వేసవిని దృష్టిలో వుంచుకుని నందికొట్కూరు నియోజకవర్గంలోని అన్నిగ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టార న్నారు. పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో పగిడ్యాల మండలం, జూపాడు బంగ్లా మండలాలలకు మంచి నీటి వసతిని కల్పించేందుకు కోట్లాదిరూపాయలు వెచ్చించి నిర్మించిన సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకులు, చెక్‌డ్యామ్‌లు, నీట కుంటలు నేటికి ఎంతో ఉపయోగపడుతున్నా యన్నారు. నెహ్రూనగర్‌కు రూ. 25లక్షలు కాకుండా మరి కొంత నిధులు మంజూరు చేయించి పూర్తిస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామనీ బైరెడ్డి శబరి అన్నారు. అనంతరం మూర్వకొండలోని శ్రీఅభయాజ నేయ స్వామి, దేవాలయాల ధ్వంజస్థంబాలు, విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలలో ఎంపి బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఒకే సారి రెండు నూతన శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయాల్లో జరిగే పూజాకార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమనీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. డాక్టర్ బైరెడ్డి శబరి గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు,పిఆర్ డిఈ సుధాకర్‌బాబు, ఎఈ జావీద్, ఎఒ నాగేందకుమార్, మాజీ నందికొట్కూరు పులపాలక సంఘం చైర్మెన్ దాసి సుధాకరరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నాయుడు బిఎస్ఎల్ఎన్ సలహాకమిటీ సభ్యులు కురువ రమేష్, పల్లె రఘురామిరెడ్డి, జయరామిరెడ్డి, మురళీ, ధర్మక్షేత్ర, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు
వజ్రప్రహార్ కార్డన్ సెర్చ్ ఆపరేషన్..!

- 270 మంది, 80 వాహనాల తనిఖీ
- 5 బైక్‌లు సీజ్

ఎమ్మిగనూరు టౌన్,మే 9,ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆపరేషన్ వజ్రప్రహార్‌లో.. భాగంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో శనివారం ప్రత్యేక కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గౌరవ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ పర్యవేక్షణ లో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సూచనలతో ఎమ్మిగనూరు డీఎస్పీ ఎన్.భార్గవి మర్రివాడ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.ఎమ్మిగనూరు పట్టణ సీఐ కంబగిరి రాముడు, గోనెగండ్ల యూపీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రబాబు, టౌన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ కిష్టప్పతో పాటు 16 మంది పోలీసు సిబ్బంది లక్ష్మీపేట, సంజీవయ్య నగర్, తిలక్ నగర్, ఎల్లమ్మబీడు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానిత ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఖాళీ భవనాలు, బస్టాండ్లు, పాత గంజాయి కేసుల నిందితుల ఇళ్ల వద్ద ప్రత్యేక సోదాలు చేపట్టారు. మొత్తం 270 మంది వ్యక్తులు, 80 వాహనాలను తనిఖీ చేయగా సరైన పత్రాలు లేని 5 మోటార్ సైకిళ్లను గుర్తించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లలో ఉన్న వ్యక్తులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత భవిష్యత్తును డ్రగ్స్ నాశనం చేస్తున్నాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరమని అధికారులు పేర్కొన్నారు.

నల్లమలలో లారీ కారు ఢీ



మహానంది, మే 9, ప్రభాతవార్తః

మహానంది నల్లమల అటవీ ప్రాంతంలోని దొరబావి రైల్వే వంతెన సమీపంలో ప్రమాదవశాత్తు లారీ కారు ఢీ కొన్నాయి. శనివారం ప్రమాదవశాత్తు జరిగిన ఈప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

నేటితో ముగియనున్న ఎల్ఆర్ఎస్ మేళా

- క్రమబద్ధీకరించుకొని ప్లాట్లపై కఠిన చర్యలు
- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు మున్సిపల్, మే 9, ప్రభాతవార్తః

నగరపరిధిలోని వున్న అనాధికార లేఅవుట్లలో ప్లాట్ల క్రమబద్ధీకరణకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)కు ధరఖాస్తు చేసుకున్న వారు ప్రక్రియను సులభంగా పూర్తిచేసుకునేందుకు ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ మేళా ఆదివారంతో ముగియనుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలో నిర్వహించిన మూడోరోజు ఎల్ఆర్ఎస్ మేళాలో పాల్గొన్న ఆయన ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తిచేసుకున్న ధరఖాస్తులకు అప్రువల్ ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎల్ఆర్ఎస్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ప్రారంభమైన ఈమేళా ఆదివారంతో ముగియనుందని పేర్కొన్నారు. గడిచిన మూడురోజుల్లో మొత్తం 102 ధరఖాస్తులకు అప్రూవల్ ప్రొసిడింగ్స్ జారీచేయడం జరిగిందని తద్వారా రూ.90.76 లక్షల ఫీజులు వసూలు అయినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా సులభంగా పూర్తిచేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు ఎల్టిపిలు, ఒకేచోట అందుబాటులో ఉండడంతో ధరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసుకోవాలని సూచించారు. అలాగే క్రమబద్ధీకరణ చేయించుకొని ప్లాట్లపై భవిష్యత్తులో కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

స్థానిక సంస్థఎన్నికలుకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్..!

: నంద్యాలలో పాతవారితో విసుగెత్తిన ఓటర్లు
: రెండు పార్టిలను కాదని మరో వ్యక్తి కోసం ఎదురుమాపులు

నంద్యాల,మే 9,ప్రభాతవార్తప్రతినిధి :

రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాచు. సియం మాటతో రాష్ట్రంలో కూటమి ,వైసిపి పార్టిలో పండగ వాతావరణము నెలకొనగా ఇక్కడ నంద్యాల్లో నిశబ్ద వాతావరణము నెలకొంది. ఎందుకంటే ఇక్కడ ఎవరికి వారు యమునా తీరు అనే రీతిలో ఉన్నారు. కూటిమి అంటున్నారు. అది రాష్ట్రంలో మాత్రమేనంద్యాల మాత్రమే కూటమి అనేది ఎక్కడ కనిపించడము లేదు. సాదారణ ఎన్నికలు ముగిసి నేటికి దాదాపు 2 సంవత్సరాలు అవుతున్నా ఒక్క సారి అంటే ఒక్క సారి కూటిమి నాయకులు కలిసి కూర్చున్న డాఖనాలు కనిపించలేదు.కూటమి అంటే బిజేపి. తెలుగు దేశం, జనసేన పార్టిలు అయితే ఇక్కడ ఎవరికి అలాగే కూటిమి ఎవరు పెద్దగా ఫేస్ వ్యాళ్లు ఉన్న వారు లేరు వారే యమునా తీరు అనే రీతిలో కొనసాగుతుంది. ముఖ్యంగా జన సేన పార్టిలో పెద్దగా ఎవరికి అంతా శామియానా లేదు. అలాగే బిజేపి అంటారా జిల్లా అధ్యక్షుడుఅబిరుచి మదు తనదైనరీతిలోకష్ట పడుతున్నారు. ఈయనకు కలుపుకుని పని చేసిన డాకనాలుకనుమాపు మేరలో కానరాలేదు. అందుకే ఈయనే మాత్రము కేంద్రములోఉన్న పెద్దలు ఏది చెప్పి పార్టి పరంగా దానిని చేస్తు ప్రజల్లో మంచిగుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్ర అధ్యకులు నంద్యాల పర్యటకు వచ్చినప్పుడు మాత్రమే అన్ని పార్టిలు ఒకే వేదికమీద ఉన్నారు.తప్ప మరెపుడు కనిపించలేదు. అలాగేరాష్ట్ర అధ్యక్షలు మున్సపల్ ఎన్నికలోసత్తా చాటాని అదేశించడము

అకోవలో మదు ముందుకు సాగుతున్నారు. అయితే వైసిపి సింగల్‌గా వస్తుంది. నీటి కాంగ్రెస్ నుండి నేటి వైసిపి పార్టి కూడా సింహం సింగిల్‌గావస్తుందనేరీతిలో వారు దూసుకు పోతున్నారు. దాదాపు మూడు సార్లు వైసిపి ఖాతాలో మున్సపాల్టి ఉండేది, మరో మారు చేజికించుకోవడానికి యూహము పన్నుతున్నారు. టిడిపి మాత్రము మున్సపాల్టి మాదే అనేరీతిలో సాగుతున్న నేటి వరకు ఒక్క వార్డులో కూడా జనంతో నోట్ల నానుతున్న నాయకుడు కనిపించలేదు.కనీసము ఈయన వార్డు ఇంచార్జి అని చెపుకోవడానికి కూడా వారు కనిపించరు .ఇలాంటి తరుణంలో ఇక్కడి ఓటర్లు తమిళనాడు తరహాలో మూడవ వ్యక్తి కోసం ఎదురు చూస్తున్నారు.జనానికి మేలు చేసే నాయకుడు కావాలని వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు పేదవాడికి కోసం తనసొంత డబ్బులు పెట్టి సేవ కార్యక్రమాలు చేస్తు గోళ్ల రాజేస్ మూడవ వ్యక్తిగా ఇక్కడ కనిపిస్తున్నారనే వాదనలు ఉన్నాయి. అయన గత ఏడాది కాలంగా వివిద సేవా కార్యక్రమాలు చేస్తు ప్రజల హృదయాల్లో చేరగని ముద్ర వేసుకున్నారు. ముఖ్యంగా కౌలు రైతులు. దీర్గ కాలం వ్యాదులకు గురి అయిన వారికి మందులు,రైతులకు ఎరువులు. అలాగే ఒక్క రూపాయకే రోట్టె పప్పులుఅలాగే వీది వీదిక మొఒబైల్ క్యాంటిన్ ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగేస్రీలకు వడ్డీలేని రుణాలు అలాగే జర్నిలిస్టులకు చైతన్యజ్యోతి పేరుతో ఆర్థిక సహాయం అందిస్తున్నారు.ఒక రకముగా చెప్పాలంటే పేదవారికి ఏమి కావాలో అది చేస్తున్నారు. ఈయన మదిలో ఏమి ఉందో తెలియదు కాని ఈయన మున్సపాల్టి అరగ్రేట్ చేస్తే మరో దలపతి అవుతారనే వాదన ఉంది,. చూద్దాం ఏమి జరుగుతుందో?

శ్రీనివాస్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

- మృతిపట్ల సంతాపం తెలిపిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదరి ్శ పాలకుర్తి తిక్కారెడ్డి

మంత్రాలయం, మే 09, ప్రభాతవార్త:

టీడీపీ కార్యకర్త శ్రీనివాస్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదరి ్శ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన టీడీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమరనాథ్‌రెడ్డి, యువ నాయకులు మాధవరం కృష్ణమోహన్‌రెడ్డి సోదరుడు టీడీపీ యువ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదరి ్శ పాలకుర్తి తిక్కారెడ్డి గ్రామానికి చేరుకుని శ్రీనివాస్‌రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదరి ్శ పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ మంచి కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. శ్రీనివాస్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని వాపోయారు. బాధితా కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ నాయకులు అబ్దుల్, ఎల్లారెడ్డి, రామయ్య, వట్టెప్ప నరసింహులు, సుజ్ఞానం తదితరులు ఉన్నారు.

రశీదు ఒక ధర.. వసూలు మరోకధర..!

: అహోబిలం టోల్‌గెట్ వద్ద దోపిడి

నంద్యాల మే 9,ప్రభాతవార్తప్రతినిధి :

ప్రముఖపుణ్యక్షేత్రమైన అహోబిలంలో భక్తులపై జరుగుతున్న టోల్ చార్జిల బాదుడైనంద్యాల బిజేపి అధ్యక్షలు అబిరుచి మదు సీరియస్ అయ్యారు. రశదు ఒక ధర వసూల మరొక దరఅంటు మండిపడ్డారు. శనివారము అయన మాట్లాడుతూ అహోబిలం క్షేతమునకు వచ్చే భక్తుల నుండి టోల్‌గేట్ నిర్వహకులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని నిప్పులు చేలరేగారు.క్షేతానికి వచ్చే భక్తులతో అదనముగా డబ్బులు వసూలు చేస్తు దోపిడి చేస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్న దేవస్థానము అదికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అదికారులు కళ్లముందే ఇత్త దోపిడి జరుగుతున్న పట్టించుకోక పోవడము దారుణమని అన్నారు. మక్కువపండి వసూళ్లు చేస్తున్నారు. సహజముగా ఇతర గ్రామాలకు చెందిన వారికి టోల్ గేట్ వసూలు చేయాలి కాని ఇక్కడ స్థానికులతో కూడా వసూలు చేస్తున్నారన్నారు. వారి అగడాలు మితిమీరి పోతున్నాయన్నారు. రూ 100 రశీదు ఇచ్చి భక్తుల నుండి రూ 200 వరకు వసూలుచేస్తున్నారని చెప్పారు. ఇది ముమ్మాటికి భక్తులను దోచుకోవడమే అన్నారు. పక్క ఊరి వారైన ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.దీనివలన స్థానిక భక్తులు దైవ

దర్శనమునకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొన్నది. ఈ విసయంపై ముఖ్యమంత్రికి దేవాదాయ మంత్రికి పిర్యాదు చేస్తామన్నారు.

వాములో మంట.. ఊర్లో గుస గుస..!

- స్థలం పంచాయితీ చిచ్చు పశువుల నోటికాడి కూడు బూడిద

నందవరం, మే 9, ప్రభాతవార్తః

ఎండలో కష్టపడి పశువుల కోసం దాచుకున్న గ్రాసం అర్థరాత్రి వేళ ఎగిసిన మంటలు తెల్లారేసరికి మూడు కుటుంబాల ఉనురుతీశాయి. మండల పరిధిలోని మిట్టసోమాపురం గ్రామ శివారులో ఉన్న ముగ్గురు రైతుల మూడు పశుగ్రాసం వాములు, ఒక చిన్నకొట్టం శుక్రవారం రాత్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామస్థుల సహాయంతో అర్థరాత్రి 12 గంటల సమయంలో రెండు అగ్నిమాపక కేంద్రాలు అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చాయి. గ్రామంలో గుసగుసల్లో నిజమెంత?..గ్రామంలో గత కొన్ని సంవత ్సరాలుగా సర్వేనం. 101లో కొందరు మాదంటూ మరికొందరికి రిజిస్ట్రేషన్ ఉందంటూ గొడవ నడుస్తోంది. అది కాస్త అధికార పార్టీ నాయకుల కలగజేతలతో పోలీస్‌స్టేషన్‌లో కూడ స్థల పంచాయితీ ఇరువర్గాల మధ్య జరుగుతూనే ఉంది. ఆ కక్షతోనే ఎవరో కావాలని నిప్పుపెట్టారని ఊరంతా చెవులు కొరుక్కుంటోంది. పగ పట్టింది మనుషులపై, కానీ కాలింది మాత్రం మూగజీవాల కడుపు అని స్థలం పంచాయితీ చిచ్చు. పశువుల నోటికాడి కూడు బూడిదగా మారిందని వృద్దులు వాపోతున్నారు. బాధితుల అవేదన చేతికొచ్చిన పంట అమ్మి ఆ డబ్బుతో పశు గ్రాసం కొని దాచుకున్నాం. ఇప్పుడు పశువులకు ఏం పెట్టాలి? అంటూ బాధిత రైతు చిన్న లింగన్న, బొజ్జన్న, తిప్పమ్మలు కన్నీరు పెట్టుకున్నారు. ఆస్తినష్టం ముగ్గురిది సుమారు లక్ష తొభైవేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. దీనిపై నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి పోలీసులచే అనుమానితులను విచారిస్తున్నారు. నిప్పు అంటించిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

యూనివర్శిటి ఇంజనీరింగ్ కళాశాలకు మరిన్ని వసతులు

కర్నూలు విద్య, మే 9, ప్రభాతవార్తః

యూనివరి ్శటి ఇంజనీరింగ్ కళాశాలకు మరిన్ని వసతులు కల్పించేందుకు కృషిచేస్తున్నామని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య వి వెంకట బసవరావు తెలిపారు. శనివారం ఆయన వర్శిటి ప్రాంగణంలో ఇంజనీరింగ్ కళాశాలకు అనుబంధంగా అదనపు భవనాల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఏకైక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అయిన వర్శిటి కళాశాల విద్యార్థులకు సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా ఈనిర్మాణాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికే నాయక్, రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు, వరి ్శటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి విశ్వనాథ్‌రెడ్డి, వర్శిటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పుచ్చా వెంకట సుందరానంద్, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ నరసింహులు, బోటనీ ప్రొఫెసర్ ఆచార్య ఆర్ భరత్‌కుమార్‌తో పాటు అధ్యాపకులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

చైన్ దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు

ఆళ్లగడ్డ, మే 9, ప్రభాతవార్తః

ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామంలో చవ్వ రాములమ్మ మెడలోని చైన్ దొంగతనం కేసులో ముద్దాయిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ డీఎస్పీ కార్యాలయంలో ముద్దాయిని కనబరిచారు. అనంతరం డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ దొర్నిపాడు పీఎస్ పరిధిలోని కొండాపురం గ్రామంలో చవ్వ రాములమ్మ ఇంటివద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి మట్టి భూసార పరీక్షల నిమిత్తమని ఐసు ముక్కలు తీసుకురమ్మాడని చవ్వ రాములమ్మ ఐసు ముక్కలు తీసుకురావడానికి ఇంటిలోకి వెళ్లింది. ఆ వ్యక్తి వెనుకనే ఇంటిలోకి వెళ్లి చవ్వ రాములమ్మ గొంతుపట్టుకొని కొట్టి ఆమె మెడలోని బంగారు గొలుసు తీసుకొని పారిపోయాడన్నారు. రాములమ్మ ఫిర్యాదు మేరకు దొర్నిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదుచేశారన్నారు. ఆళ్లగడ్డ రూరల్ సిఐ బివి రమణ ఆధ్వర్యంలో విచారణ చేపట్టగా శనివారం రాబడిన సమాచారం మేరకు భాగ్యనగరం గ్రామరోడ్డులో రూరల్ వేర్‌హౌస్ గోడౌన్ వద్ద కొండాపురానికి చెందిన ముద్దాయి పయిడెల జగన్‌మోహన్‌రెడ్డి (34)ను అరెస్టుచేసి అతని వద్ద నుండి సుమారు 42 గ్రాముల బంగారు చైన్, ఒక స్కూటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈకేసును పదిరోజుల్లో చేధించి ముద్దాయిని అరెస్టుచేసిన సిఐ రమణ, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బందిని అభినందించారు.

కైప సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

: 33 కేవీ లైన్ పనుల నేపథ్యంలో వినియోగదారులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి

బనగానపల్లె, మే 9 ప్రభాతవార్త:

పట్టణంలో కొత్తగా చేపడుతున్న 33 కేవీ లైన్ పనుల కారణంగా మే 10వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. మద్దిలేటి తెలిపారు. 33 కేవీ కైప సబ్‌స్టేషన్ పరిధిలోని కైప, అప్పలాపురం, టంగుటూరు గ్రామాలకు ఈ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అందువల్ల ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.